కథ

# స్వయంకృతాపరాధం




– వనం సావిత్రీనాథ్

**పది లక్షలు– పది లక్షలు ఇహి...ఇహి... నాకు పది లక్షలు వచ్చాయి. చిత్తుకాగితాలు ముక్కలు చేస్తూ విసిరివేస్తోంది సుధేష్ణ. చుట్టూ పిల్లలు మూగి వున్నారు. ఇదిగో వంద కాగితం అని ఒకరు, ఇదిగో 500 కాగితం అని ఒకరు ఆమె చుట్టూ మూగారు. 'అరేయ్! నా 500 కాగితంరా! పది లక్షలురా!' అంటూ వాళ్ల వెంట పడింది. తైల సంస్కారం లేని జుట్టు, మాసిన బట్టలు మాసిక లేసి దుమ్ము కొట్టుకుపోయిన చీర, చేతిలో వైరు బుట్ట. ఆ బుట్ట నిండా చిత్తు కాగితాలు. పిల్లలంతా ఆమెను ఓపికున్నంత సేపు ఏడిపించి చల్లగా జారుకున్నారు. కిందపడిన కాగితాలన్నీ ఏరుకుంటూ గొణుగుతూ బుట్టలో వేసుకుంది. ఒక నాటి తెలివిగల సుధేష్ణ. ఎందరికో తిండి పెట్టగలిగిన సుదేష్ణ.**

అన్నం తిని మూడు రోజులయ్యింది. ఆకలి, దాహం ఆమెకు ఆ చిత్తుకాగితాలే. ఎవరైనా జాలి తలచి ఇంత తిండి పెడితే అది తింటూనే తన బుట్టలోని పది లక్షలు ఎవరు కాజేస్తారో అని భయం భయంగా దగ్గరకు జరువుకుంటుంది. పక్కింటి సుహాసిని పిలిచి అన్నం పెట్టి 'ఎలాంటి దానివి ఎలా అయ్యావు సుధేష్ణా?' అంటూ కళ్ల నీళ్లు పెట్టింది. ఆమెకు గతం కళ్లముందు మెదిలింది.

* * * *

కోరికలే గుర్రాలై పరుగెత్తే వయసులో ప్రపంచమంతా ఇంద్రధనుస్సులా కనిపించేది: తనపై తనకు నిశ్చితాభిప్రాయం ఉండేది సుధేష్ణకు. తను అందమైనదని, తెలివిగలదని, తన తెలివి తేటలతో ఎంతటి వారినైనా బుట్టలో పెట్టగలనని అనుకునేది. ఎస్.ఎస్.ఎల్.సి. చదివే రోజుల్లోనే తండ్రి చనిపోయాడు. తనపైన ఇద్దరు అక్కలు, ఒక అన్న వున్నారు. తల్లి కోర్టులో చిన్న గుమాస్తాగిరి చేసేది. కొద్ది పాటి సంపాదనతోనే గుట్టుగా బతికేవారు. ఇద్దరు అక్కలు తమ బీద స్థితిని చూసి తల వొంచి తాళి కట్టించుకున్నారు. వారి జీవితాలేవో వారు గడువుతున్నారు. అన్న తన స్వార్థం తను చూసుకుంటూ లోకం కోసం తమను చేరదీసినా తన కోరికలకు ఆనకట్ట వేసే వాడు. కట్ట వేసే కొద్దీ అలల మాదిరి ఉప్పొంగుతుండేవి కోరికలు. తనకో నమ్మకం తన తెలివి... మాటకారితనంతో తననో రాజకుమారుడు కట్నం లేకుండా పెళ్లి చేసుకుంటాడని. అందుకే వదిలించుకోవాలని తన అన్న చేసే ప్రయత్నాలన్నీ విఫలం చేసేది. ప్రతి ఒక్క సంబంధానికి వంకలు పెట్టేది. తనకున్న కళ చిత్ర లేఖనం. కళానికేతన్‌లో చేరి డిప్లొమా సంపాదించాలనుకుంది. ఆ పేరుతోనైనా గొప్పవారితో పరిచయం పెరిగి ఓ ధనవంతునికి చేరువ కావాలనుకుంది. కళానికేతన్‌లో చేరి చిత్రకళతో పాటు చిత్రవిచిత్రాలెన్నో చేసింది. ఆమె విన్యాసాలను అవకాశంగా తీసుకున్న రాము అనే ఇన్‌స్ట్రక్టర్ ఆమెను పొగడ్తలతో ముంచెత్తాడు. పొగడ్తలకు లొంగిపోయి వయసుపొంగులో మనసు కుంగిపోయింది. కలళానిలయం వెనుక గది వారికి



## సల్మాన్‌ఖాన్‌కు

## కుర్ర పిల్లల పిచ్చి

ఇటీవలే జింకల్ని చంపి, వన్య మృగ సంరక్షణా చట్టం క్రింద అరెస్టు కాబడి బయటకొచ్చిన సల్మాన్‌ఖాన్ చడీ చప్పుడూ కాకుండా సూరజ్ బర్‌జాత్యా 'హమ్ సాథ్ సాథ్ హై' షూటింగ్‌లో పాల్గొన్నాడు. అయితే షాట్ గాప్‌లో షూటింగ్ చూడడానికి వచ్చిన కుర్ర పిల్లలు ఆటోగ్రాఫ్ అడిగితే చొక్కా విప్పి ఛాతీ మీద ముద్దు పెట్టిన వాళ్లకే ఆటోగ్రాఫ్ అని చెప్పున్నాడట. అంతే కాదు సోనాలీ బింద్రేతో రాత్రివూట తిరుగుళ్లు కూడా షరా మామూలే.

పడకగది అయ్యింది. కాలక్షేపం- నడచివన్నాళ్లు అనుకున్నాడు. అతను భార్యాపిల్లలు ఉన్నవాడన్న విషయం తెలిసే సరికి పరిస్థితి చేయిదాటిపోయింది. విషయం తెలిసిన సుధేష్ణ పశ్చాత్తప పడి పద్ధతి మార్చుకోవాల్సింది పోయి కసి పెంచుకుంది. వాళ్ల ఇంటికి రాకపోకలు సాగించి అతని భార్యముందే అతిగా ప్రవర్తించడం మొదలుపెట్టింది. ముందు గురు శిష్యుల సంబంధం అనుకున్నా వీరి ప్రవర్తనను పసిగట్టి నిలదీసింది. ఒక రకమైన పైశాచికానందంతో తప్పకుంది సుధేష్ణ తప్పనంగీకరించి తలదించుకున్నాడు అతను. తను ఆరాధించే నటరాజు ముందు పిల్లల మంచి ప్రమాణం చేయించింది. ఆమెతో ఇక ముందు సంబంధం పెట్టుకోనని బాస చేశాడు. అది మొదలు ఆమె జీవితం ఒక్కోమెట్టు దిగజారటం.

కళా నిలయంలో డిప్లొమా సంపాదించింది. ఇంట్లో అన్నా వదినల పోరు ఎక్కువైంది. అన్న ఏదో ఒక సంబంధం తీసుకురావడం, ఆమె దృష్టిలో అది ఆనక పోవడం తిరస్కరించడం ఇంట్లో యుద్ధం జరగడం పరిపాటి అయ్యింది. పండుగ కోసమై వచ్చిన అక్కా బావ ఇంట్లో జరుగుతున్న తంతు చూసి తమ వెంట తీసుకుపోతామన్నారు. అక్కడే ఏదైనా ఉద్యోగం చూస్తామన్నారు. స్వేచ్ఛ, కొత్త దనాన్ని ఆశించిన సుధేష్ణ ఎగిరి గంతేసింది. తన భారం తగ్గిపోతోందని అన్నా సరే అన్నాడు. అక్కా బావ వెంట ఖమ్మం చేరుకొంది. ఆయన పరపతినంతా ఉపయోగించి ఆమెను ఒక స్కూల్లో టీచరుగా వేయించాడు. ఉద్యోగం ఇప్పించాడనో, పెద్దవాడనో బావను గౌరవించేది. ఆమె బాగోగులు చూడాలని ఆమె దగ్గరకు వచ్చేవాడు. సెలవు దొరకగానే తమా వెళ్లేది. మొదట సానుభూతి తోనే చూసిన బావ సాన్నిహిత్యం పెరిగి అవకాశం వినియోగించుకోవాలనుకున్నాడు. అలవాటైన ప్రాణం సుధేష్ణ కాదనలేకపోయింది. కాదనలేని ఆమె బలహీనత ఆయనకు అవకాశమయ్యింది. 'నిప్పు తప్ప ఎంతో సేపు దాగవు' అన్నట్లు ఎన్నాళ్లో దాగలేదు వీరి వ్యవహారం. విషయం తెలిసిన అక్క భర్తను కట్టడి చేసింది. చెల్లిని అసహ్యించుకోవడం మొదలు పెట్టింది. విషయం తెలిసిన తల్లి కూతురు దగ్గర ఉండాలని వచ్చింది. తల్లీ కూతురూ కలిసి కాలం వెళ్లదీయసాగారు. అప్పటికే సమాజం పై ఒకరకమైన కసి, ద్వేషం పెంచుకుంది సుధేష్ణ. అదేమి పాపమో చూసిన సంబంధాలన్నీ కట్నం దగ్గరే ఆగిపోయేవి. అందంగా వున్న తను కట్నం పోసి భర్తనుకొని అతని అదుపు ఆజ్ఞలలో ఉండటం ఆమెకు ఇష్టం లేదు. అతని నుంచి తను డబ్బు గుంజాలే గాని ఎదురు తను ఇవ్వటానికి ఒప్పుకోలేదు. చూస్తుండగానే 40 ఏళ్లు దాటాయి. అదేం విచిత్రమో పెళ్లయిన పెద్ద వయసు వారంటేనే ఆమెకు మోజు ఉండేది. వాళ్లు అవకాశం వినియోగించుకునేవారు. వారి నుంచి వీలైనంత డబ్బు, ఆస్తి గుంజేది. ఊళ్లో ఎవరినో ఒకరిని బుట్టలో పెట్టి కాలక్షేపం చేసేది. చిత్రకళాభిమాని రామకృష్ణ సుధేష్ణ చుట్టూ తిరిగేవారు. ఆమె కళను, ఆమెను మెచ్చుకునేవాడు. పరిచయం పెరిగి సాన్నిహిత్యం సామీప్యమయ్యింది. వయసు తారతమ్యం 25 సంవత్సరాలున్నా భార్యా భర్తలున్నా అతను ఆమె మెడలో తాళికట్టాడు. ఎవరి స్వార్థం వారికుంది. 'వయసులో ఉంది ఉద్యోగస్తురాలు కాలక్షేపం చేయవచ్చు' అని అతను అనుకున్నాడు. 'ఆస్తిపరుడు బాదర బందీలు ఏమీ లేవు, కట్నం అడగడు, తన స్వేచ్ఛకు అడ్డురాడు, తనకు ఆంక్షలు పెట్టడు' అని ఆమె అనుకొంది. తాను తలచింది ఒకటైతే జరిగింది మరొకటి అన్నట్లు మూడు సంవత్సరాల మురిపెంతో సంసారం చట్టుబండలైంది. తలలో నరాలు చిట్లి శాశ్వతంగా దూరమయ్యాడు. పెళ్లయినా ఏ సుఖం లేకుండా పసుపుకుంకుమలకు దూరమయ్యింది. లోకం దృష్టిలో విధవ అయ్యింది. మానసికంగా ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొంది. అతను బతికుండగా దక్కించుకున్న 30 తులాల బంగారం, 4 లక్షల ఇల్లు మాత్రమే మిగిలింది. ఆస్తిలో వాటాల కోసం వల విసిరింది. కాని ఆయన పిల్లలు 'నువ్వు ఉద్యోగస్తురాలివి. భార్యా పిల్లలున్న వాడిని పెళ్లిచేసుకున్నావు. నీ వివాహం చెల్లదు. ఆస్తిలో వాటా అడిగావో కేసుపెడతాము. ఉన్న ఉద్యోగం ఊడుతుంది.' అంటూ బెదిరించారు. తన కంటూ ఒక సంతానమన్నా ఉంటే పోట్లాడవచ్చు అనుకుంది. ఆ కోరికా నెరవేరలేదు. తేలు కుట్టిన దొంగలా మిన్నకుండిపోయింది. పరుల కోసమై పైసా ఖర్చు పెట్టడానికి ఇష్టపడేది కాదు. కనీసం రిక్షా ఎక్కినా గీచి గీచి బేరమాడేది. 'ఈ డబ్బంతా ఏ నక్కల పాలో!' అని ఊళ్లోవాళ్లు చెవులు కొరుక్కునే వారు. ఎదురు పడి అడిగితే ఎవరి కొంపకు ఎసరు పెడుతుందో అనే భయంతో దగ్గరకు రానిచ్చే వారు కాదు. ఆమెతో ఎవరికే లాభం లేనందున అందరూ దూరంగానే ఉండేవారు. ఇదివరకులా ఎవరికైనా వల విసరటానికి వయసు సొగసు కరిగిపోయాయి. పైగా విడో అన్న ముద్ర ఒకటి. రోజులు గడుస్తున్నాయి. జీవితం దుర్భరంగా ఉంది.

* * * *

హైదరాబాదులో చిత్రలేఖనం పోటీ జరుగుతోందని పేపరులో చూసి మరుగున పడిన తన కళకు దుమ్ము దులిపి కొన్ని చిత్రాలను గీసి పోటీకి పంపింది. ఇలాంటి పోటీలో రికమండేషన్ కావాలని ఎవరో సలహా ఇచ్చారు. ఎవరి దగ్గరికెళ్లాలి? ఎవరిని పట్టాలి? అని పాత ప్రక్రియను మేలుకొలిపింది. అలా విచారించగా ఆ పోటీకి సంబంధించిన గోవిందు పరిచయమయ్యాడు. వల విసిరింది. పరిచయం పెంచుకుంది. తన కథను క్లుప్తంగా చెప్పింది. అతను వివరంగా విన్నాడు. వల్లో పడినట్లే అనిపించి తన వలలోకి ఆమెను లాక్కున్నాడు. 'ఆమెను రాష్ట్ర వ్యాప్తంగా, జాతీయ స్థాయిలో నిలబెడతానన్నాడు. కొంత ఖర్చవుతుందన్నాడు. ఆమెకు కీర్తి మైకం కలిగించాడు. జీవితాంతం తోడుగా నిలబడతానన్నాడు. ప్రముఖ చిత్రకారిణిని చేస్తానన్నాడు.' ప్రలోభానికి లొంగింది. గుళ్లోకి తీసికెళ్లి దండలు మార్చుకున్నారు. 'జీవితంలో పేరు ప్రఖ్యాతలు వచ్చే వరకు మన సంబంధం గుట్టుగా ఉండాలన్నాడు.' ఆమె ఇంటికి రాకపోకలు సాగించాడు. చిన్నగా డబ్బు గుంజసాగాడు. చిల్లి కుండలో నీరులా ఆస్తి కరిగిపోసాగింది. బంగారం, ఇళ్ల జాగాలు, ఫిక్సడ్ డిపాజిట్‌లు చేతులు మారాయి. ఇంకా ఊరిలో వీలైనన్ని చోట్ల అందినంత అప్పు చేసింది. ఎప్పుడూ

ఒక్క పైసా కూడా ఒక్కరికీ ఖర్చు పెట్టని సుధేష్ణ గోవిందుకు సర్వస్వం దోచిపెట్టింది. చూసిన వాళ్లు ముక్కు మీద వేలేసుకున్నారు. ఎవరు చెప్పినా వినేరకం కాదు. చెప్పగలిగిన సాన్నిహిత్యం ఎవరికీ లేదు. 'ఆ ఉద్యోగం ఏపాటిది. రిజైన్ చేసి హైదరాబాదులో స్థిరపడితే అవకాశాలు ఎన్నో వస్తాయి.' అంటూ ఉద్యోగం రిజైన్ చేయించాడు. హైదరాబాదులో 10, 12 లక్షల ఖరీదు చేసే ఇల్లు 8 లక్షలకే బేరం వచ్చిందంటూ డబ్బు లాగాడు. ఒక బిల్డింగు ఆమె పేర రిజిష్టరు చేయించా నన్నాడు. నవంబర్ 14వ తేదీ జాతీయ స్థాయి పోటీ. తప్పకుండా నువ్వే గెలుస్తావు అంటూ ఉన్న కొద్దిపాటి డబ్బు, నగలు దోచుకు పోయాడు. 13వ తేదీ నాటికి హైదరాబాద్ రమ్మన్నాడు. అన్నీ సర్దుకుని ఉన్న ఇల్లు అమ్ముకుని ఓ అర్ధరాత్రి ఎవరికీ చెప్పకుండా హైదరాబాద్ బస్సెక్కింది. 10 లక్షల ఆస్తి హైదరాబాదులో సంపాదించానన్న ఆనందంతో హైదరాబాదులో కాలు పెట్టింది. తను కొన్న ఇంటి దగ్గరకు వెళ్లింది. ఇంటిముందున్న గూర్ఖా 'కౌన్ హై?' అన్నాడు.

'ఈ ఇల్లు నాది, నేను కొన్నాను. గోవింద్ గారి మిసెస్‌ను' అంది ధీమాగా.

'గోవింద్! కౌన్? యహా కోయి భీ నహీ హై! యహా ఎమ్మెల్యే సాబ్‌కా ఘర్ హై. పర్‌సోం హి. బారహ లాఖ్‌సే ఖరీద్ లియా. జావ్-జావ్' అన్నాడు.

నెమ్మదిగా గోవింద్ ఇంటికి చేరుకుంది. ఇంటికి తాటికాయంత తాళం కప్ప వేళాడుతోంది. పక్క వారిని వివరాలు అడగ్గా '2 రోజుల కిందటే ఈ ఇల్లు అమ్మి ఢిల్లీ వెళ్లాడనీ, అడ్రసు ఎక్కడో తెలియదని, అలా మోసం చేయడం అతనికి అలవాటే' అంటూ సానుభూతి చూపారు.

'ఉన్నదీ పోయి, ఉంచుకున్నదీ పోయి' రోడ్డున పడింది. మళ్లీ ఖమ్మం బస్సెక్కింది. ఊరు చేరిన ఆమెను అవ్వల వాళ్లంతా చుట్టుముట్టారు. ఉండటానికి ఇల్లు లేదు. చేయడానికి ఉద్యోగం లేదు. పది లక్షల ఆస్తి కోసం ఉన్నదంతా ఊడ్చుకొంది. ఆకాశంలో మబ్బును చూసి ముంతలో నీరు వంపుకుంది.

* * * *

కనిపించిన ప్రతి కాగితం పది లక్షలని పోగు చేసుకుంటూ బుట్టలో వేసుకుంటుంది. మతి చలించి రోడ్డుపై తిరుగుతుంది. చిత్తుకాగితాలన్నీ ఏరుకుంటుంది. జమ చేసుకుంటుంది. 'నా పది లక్షలు, నా పది లక్షలు అంటూ కలవరించడం తప్ప మరో మాట రాదు.'

